
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

ఆదివారం 18 ఫిబ్రవరి 2024

# జోగిపేటకు...
# పూర్వ వైభవం తీసుకొస్తా..!

- అజ్జమర్రి జోగిపేట వంతేనకు రూ.85 కోట్లు
- సంగుపేట... అన్నాసాగర్ వరకు డివైడర్..సెంట్రల్ లైటింగ్
- పట్టణ ప్రజలకు రుణపడి ఉంటా

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర**

అందోల్ మేజర్ న్యూస్ : జోగిపేట పట్టణాన్ని వ్యాపార పరంగా పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు...అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి...పట్టణాన్ని విస్తరింపజేయడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. నాందేడ్?ఆకోలా 161 జాతీయ రహదారి బైపాస్ కావడంతో జోగిపేట పట్టణంపై వ్యాపార పరంగా ప్రభావం పడిందని, ఇందుకోసం జోగిపేట నుంచి నర్సాపూర్ నియోజకవర్గంలోని అజ్జమర్రి వరకు వంతేన నిర్మాణం, రోడ్డు ఏర్పాటు చేసినట్లయితే వ్యాపార పరంగా వృద్ధి చెందే అస్కారం ఉంటుందన్నారు.

వివరాలు 2లో





# అభివృద్ధికి...
# సహకరించాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



వివరాలు 2లో

## బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో...
## కేసిఆర్ జన్మదిన వేడుకలు

- తెలంగాణ బాపు వర్ధిల్లు నూరేళ్లు.
- కారణజన్ముడు మన కెసిఆర్.
- తెలంగాణ అనే పదానికి నిలువుటద్దం కెసిఆర్.





వివరాలు 3లో

## విజయవంతంగా...
## ఉచిత ఐటిసేవలు



వివరాలు 7లో

## పట్టా భూమిలో మట్టి రవాణాకు
## అనుమతి తప్పనిసరి

–జిల్లా కలెక్టర్ రాజర్షి షా



వివరాలు 8లో

# కెసిఆర్ జన్మదిన వేడుకలు

ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్స్ హిందూ ఆదర్శ రెడ్డి





వివరాలు 4లో

## 2 కోట్ల యాభై లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలోని కాజిపల్లి, దాచారం, నాల్తూరు, మాదారం, కొడకంచి, శివనగర్, రాలకత్వ, సోలక్పల్లి, ఇమామ్ నగర్, ఉట్ల, మంగంపేట్, జిన్నారం, జంగంపేట్, వావిలాల, లక్ష్మీ గూడెం గ్రామాలలో 2 కోట్ల 50 లక్షల ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో సీసీ రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు ప్రభాకర్, గడ్డపోతారం ఎంపీటీసీ జానాబాయి,జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్. ఎంపీడీవో వై.అరుణ రెడ్డి, ఔఖీఇఉఖి అసిస్టెంట్ ఆఫీసర్ రామ్మోహన్, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఏ ఈ మల్లేష్, డి ఈ , మాజీ సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందూర్ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు గౌడ్, రాజగోపాల్ రెడ్డి, జయప్రకాశ్, జిన్నారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, మాజీ ఉపసర్పంచ్ జింకల రవి, రమేష్, కృష్ణారెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

రామచంద్రపురం మేజర్ న్యూస్ : స్వర్గీయ శ్రీ కృష్ణమూర్తి మరియు పుష్పవతి చిరునోముల స్మారకార్థం. , ఐఖింలోని వారి పిల్లలు మరియు మనుమలు ప్రతి గ్రూప్‌లో టాపర్‌లు మరియు స్టేట్ లేదా ఉత్తమ ర్యాంక్ / మార్కులు సాధించిన విద్యార్థికి రూ. 5000 మెరిట్ స్కాలర్‌షిప్‌ను ఏర్పాటు చేశారు. తద్వారా వెలిమెల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి రూ.25,000 అందజేయనున్నారు. . సంస్థలో ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నప్పుడు ఈ విషయాన్ని శ్రీ. రాంప్రసాద్ ప్రకటించారు. , ప్రిన్సిపాల్ ఈ స్కాలర్‌షిప్‌ను తన బంధువులు స్పాన్సర్ చేయబోతున్నారని అతను చెప్పాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యాసంస్థలోని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు, ప్రస్తుత బ్యాచ్‌లతో సహా 2500' విద్యార్థులు ఈ సంస్థలో చేరారు. ప్రిన్సిపల్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ బ్యాచ్ కూడా ఇతర బ్యాచ్ లాగే విజయం సాధించాలని ఆకాంక్షించారు. మోడల్ స్కూల్, వెలిమెల రాష్ట్రంలోనే గొప్ప ప్రతిష్టను కలిగి ఉంది, దీనిని అన్ని పాసింగ్ అవుట్ బ్యాచ్‌లు నిర్వహించాలి. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన బ్యాచ్ కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వీడ్కోలు వేడుకల్లో ఇంటర్మీడియట్ ఎ. 2వ సంవత్సరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు



# అభివృద్ధికి... సహకరించాలి

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,తో కలిసి సి ఎస్ ఆర్ నిధుల సేకరణ పై అధికారులు పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులను సేకరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత శాఖల అధికారులకు.పరిశ్రమ ప్రతినిధులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లా అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులు వినియోగించేలా చూడాలన్నారు. సి ఎస్ ఆర్ నిధులను విద్యా, వైద్య సదుపాయాల కోసం ఖర్చు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా హాస్టల్స్ ,ఆసుపత్రులు, అదనపు తరగతి గదులు, విద్యాసంస్థలు ఆస్పత్రులలో కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కోసం వినియోగించేలా చూడాలన్నారు. జిల్లాలోని ఆయా పరిశ్రమల యాజమాన్యాలు సి ఎస్ ఆర్ కింద ఇవ్వాల్సిన నిధులు, ఇప్పటివరకు ఇచ్చినవి, ఇంకాఇవ్వాల్సిన బకాయలపై దృష్టి సారించాలన్నారు. ఆయా నిధులతో గుర్తించిన పనులను చేయాలని లేదా జిల్లా యంత్రాంగం చేసేలా సహకరించేలా పరిశ్రమల యాజమాన్యాలకు సూచించాలన్నారు.. సి ఎస్ ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా పరిశ్రమ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చేలా క్లస్టర్ ఇన్చార్జీ అధికారులు చైతన్య పరచాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, , అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పరిశ్రమల శాఖ జిఎం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ , ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శాఖల అధికారులు,సిపిఓ, వివిధ పారిశ్రామిక ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# జోగిపేటకు... పూర్వ వైభవం తీసుకొస్తా..!

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర



మొదటిపేజీ తరువాయి...

శనివారం అందోలు?జోగిపేట మున్సిపాలిటీలోని శ్రీ వాసవి కల్యాణ మండపంలో ఆర్యవైశ్యులతో, శ్రీరంగనాథ దేవాలయ కమిటీ హాల్, శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో వివిధ కుల సంఘాలతో వేర్వేరుగా ముఖాముఖి సమావేశాలను నిర్వహించి అభివృద్ధిపై అభిప్రాయ సేకరణను చేపట్టారు. మా తండ్రి దివంగత మాజీ మంత్రి సీ.రాజనర్సింహను ఆదరించారని, ప్రస్తుతం నన్ను ఆదరిస్తున్నారని, మా కుటుంబం ఎల్లప్పుడూ అందోలు నియోజకవర్గ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటుందన్నారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయాల్లో జేఎన్‌టీయూ, వ్యవసాయ, సాంకేతిక పాలిటెక్నిక్, పీజీ, డిగ్రీ కళాశాలలు వంటివి తీసుకొచ్చానన్నారు. నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు పరిశ్రమల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం తనవంతు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మున్సిపాలిటీని విస్తరింపజేసేందుకు సంగుపేట చౌరస్తా నుంచి అన్నాసాగర వరకు రోడ్డును వెడల్పు చేయడంతో పాటు డివైడర్‌ను ఏర్పాటు చేసి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తానన్నారు. క్లాక్ టవర్ నుంచి ఏర్రారం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు మంత్రి దృష్టికి తీసుకురావడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. పట్టణంలోని విద్యా సంస్థలకు ప్రహారీ గోడ నిర్మాణాలకు గాను నిధులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. వేణుగోపాల స్వామి దేవాలయ ప్రాంగణంలో వాసవి మాత దేవాలయాన్ని నిర్మాణం తలపెడితే ఆర్యవైశ్యులకు, ఆలయ కమిటీ సభ్యులకు మధ్య తలెత్తిన వివాదాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాసవి మాత దేవాలయ నిర్మాణానికి సహకరించాలంటూ ఆర్యవైశ్య సంఘం సభ్యులు మంత్రిని కొరగా, ఆయన ఇరువర్గాలకు చెందిన పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. వాసవి కల్యాణ మండప అభివృద్ధికి రూ.50 లక్షలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అందోలు శివారులోని 1141 సర్వేనంబరులోని 12 ఎకరాల ప్రభుత్వ స్థలంలో నర్సింగ్ కళాశాల, హాస్టల్, 150 పడకల ఆసుపత్రిని నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో నిర్మించడం వల్ల జోగిపేట నుంచి అందోలు వరకు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఆయా సంఘాల నాయకులు మంత్రి దామోదర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పాండు, డిప్యూటీ తహసీల్దారు మధుకర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, రంగ సురేష్, ఆకుల చిట్టిబాబు, పి.రేఖా ప్రవీణ్, డి.శంకర్, నాగరాజ్, హరికృష్ణాగౌడ్, చందర్, దుర్గేష్, మాజీ మార్కెట్ ?చైర్మన్ మల్లికార్జున్, వైశ్య సంఘం నాయకులు ప్రేమ్‌కుమార్, రంగ హరి ప్రసాద్, సంపత్, రంగ రామకృష్ణ, శంకర్, పెంద్యాల రాములు, మాజీ ఎంపీటీసీ డీజీ.వెంకటేశంతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ?రూ. 300 కోట్లతో సింగూర్ అభివృద్ధికి ప్రతిపాదనలు: తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వైఎస్ఆర్ హయాంలో సింగూర్ జలాలను నియోజకవర్గంలోని 40 వేల ఎకరాలకు సేద్యానికి అందించడానికి కాలువ నిర్మాణానికి రూ.89.99 కోట్లను మంజూరు చేయించి, కాలువలను తవ్వించి చెరువులను నింపామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యానికి కాలువలు అక్కడక్కడ పూడికపోతున్నాయని, కాలువలకు రిబిట్‌మెంట్ పనులను చేపట్టేందుకు, సింగూర్ పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు గాను రూ. 300 కోట్ల నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ నిధులు మంజూరైన వెంటనే ఆ పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.

## మినీ ట్యాంక్‌బండ్‌గా అందోలు చెరువు:

కాకతీయుల కాలం నాటి అందోలు పెద్ద చెరువును మినీట్యాంక్ బండ్‌గా మారుస్తానని మంత్రి దామోదర్ అన్నారు. తెలంగాణ టూరిజం అధికారులతో చెరువు కట్టను, పాత గెస్ట్‌హౌస్‌ను పరిశీలించారు. చెరువులో బోటింగ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాత గెస్ట్ హౌస్‌ను హోటల్‌ను ఏర్పాటు చేద్దామన్నారు. చెరువు కట్టపై లైట్లు, బెంచీలు, రోడ్డు వైపున ఉన్న కట్టకు రిబీట్‌మెంట్ పనులు చేపడతామన్నారు.

## పీఎం కిసాన్ 16వ విడత డబ్బుల కోసం

# ఈ కేవైసీ, ఆధార్ సీడింగ్ చేసుకోవాలి

**: మండల వ్యవసాయ అధికారి వసంతరావు**



జగదేవపూర్ : మేజర్ న్యూస్ : పీఎం కిసాన్ 16 వ విడత డబ్బుల కోసం ఈ కే వై సీ మరియు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 7900 కుటుంబాలకు పిఎం కిసాన్ 15 విడతలుగా ఒక్కొక్క విడతకు రూ.2000 జమ అయ్యాయని 16వ విడత జమ కావటానికి ఈ కేవైసీ మరియు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని మండలం లో ఇంకా 96 మంది రైతులు ఈ కేవైసీ 284 మంది రైతులు బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ చేసుకోలేదని, దీనికోసం ఇప్పటికే గ్రామాల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు అఖిఅ సిబ్బంది గ్రామాలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పిస్తూ ఈ కేవైసీ మరియు ఆధార్ సీడింగ్ చేస్తున్నారని తెలిపారు. శనివారం పీర్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న ఈ కేవైసీ మరియు ఆధార్ సీడింగ్ ను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ కార్యక్రమం 21 వ తేదీ వరకు జరుగుతుందని కావున మిగిలిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో...

# కేసిఆర్ జన్మదిన వేడుకలు

- తెలంగాణ బాపు వర్ధిల్లు నూరేళ్లు.
- కారణజన్ముడు మన కెసిఆర్.
- తెలంగాణ అనే పదానికి నిలువుటద్దం కెసిఆర్.



సిద్దిపేట ప్రతినిధి. మేజర్ న్యూస్ : బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి సిద్దిపేట ముద్దు బిడ్డ బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా ఆయా మున్సిపాల్టీలలో, మండల కేంద్రాలలో ఘనంగా జరిగాయి... కెసిఆర్ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని సర్వ మత ప్రార్థనలు నిర్వహించారు ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదేవిదంగా సి ఎస్ ఐ చర్చ్ లో, ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. అనంతరం బి ఆర్ ఎస్ వి నాయకులు పెరక మధు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమం లో, క్యాంప్ కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి సంబురంగా కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, వైస్ చైర్మన్ కనకరాజు, పాల సాయిరాం లు మాట్లాడుతు కెసిఆర్ తెలంగాణ తెచ్చిన మహా నాయకుడని, తెచ్చిన తెలంగాణ ను దేశానికి ఆదర్శం గా నిలిపిన మహా నేత అని వారు అన్నారు... తెలంగాణ బాపు మన కెసిఆర్ అంటూ... కెసిఆర్ నిండు నూరేళ్లు వర్ధిల్లాలి.. మళ్ళీ సీఎం కెసిఆర్ రావాలి అంటూ నినాదాలు ఇచ్చారు... తెలంగాణ కు పెద్దయన. పెద్ద దిక్కు కెసిఆర్ అని... నాడు ప్రజల అకాంక్ష లకు పోరాడి రాష్ట్రం తెచ్చి... ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చి దేశ చిత్ర పటం లో నిలిపిన నాయకడు కెసిఆర్ అని చెప్పారు... కెసిఆర్ ఎప్పటికి తెలంగాణ ప్రజలకు వైపు ఉంటారన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్స్, పార్టీ శ్రేణులు, యువత విద్యార్థి మహిళా నాయకులు పాల్గొన్నారు.








## గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై

# అవగాహన కల్పించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్

- చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యరాదు.
- ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి.
- తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు.
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపరాదు.
- తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి.
- చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు.
- ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించిన వారే.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మహిళలలు, బాలికల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం రోజున జిల్లా పరిధిలోని మిట్టపల్లి బాలికల గురుకుల పాఠశాలలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి తెలియజేశారు.సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల పట్ల అవగాహన కల్పించారు . టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి వివరించారు.సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు.భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ హర్షియా, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రమాద వశాత్తు గడ్డి వాము దగ్ధం

**- ఆవు దుర్మరణం. - సుమారు రూ. 2 లక్షల ఆస్తి నష్టం**



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణానికి చెందిన పుల్ల మల్లేష్ కు చెందిన గడ్డి వాము దగ్ధమైంది. పుల్ల మల్లేష్ కు తూప్రాన్ శివారులో పొలం ఉంది. శనివారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో మల్లేష్ కు చెందిన గడ్డి వాముతో పాటు పాలిచ్చే ఆవు మంటల్లో చిక్కుకుని దుర్మరణం పాలయింది. సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.

## బీజేపీ పార్టీ నిర్వహిస్తున్న అయోధ్య యాత్రను ప్రారంభించిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 17 వ తేదీన మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట నుండి అయోధ్య శ్రీరామజన్మభూమి రాంలల్లా దర్శనార్థం కొరకు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి ట్రైన్ ద్వారా అయోధ్యకు శ్రీరామ భక్తులను తీసుకెళ్లి వారికి శ్రీరామ దర్శనమ్ చేపించి మళ్ళీ తిరిగి సికింద్రాబాద్ వరకు తీసుకొచ్చే బాధ్యతను భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తుంది. అయోధ్యకు వెళ్లే భక్తులకు ట్రైన్ టికెట్, ఉండడానికి వసతి సదుపాయం, టిఫిన్స్, భోజనం అన్ని కూడా కేవలం 1800 రూపాయలకు మాత్రమే కల్పిస్తుందని పులిమామిడి రాజు తెలియజేశారు. ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పిస్తున్న మన దేశ ప్రధాని నరేంద్రునికి సంగారెడ్డి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అయోధ్యకు వెళ్లే భక్తులను ఊరేగింపుతో స్థానిక పాత పెరుమాండ్ల మందిరం నుండి దుర్గమ్మ మందిరం వరకు అంగరంగా వైభవంగా సాగానంపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, పట్టణ అధ్యక్షులు కె శ్రీనివాస్, బీజేపీ నాయకులు శ్రీశైలం యాదవ్, కృష్ణ గౌడ్, శ్రీకాంత్ రాజ్, గొర్లిల్లా శివ లింగం, అశోక్ స్వామి మరియు భక్తులు సిదార్థ్, సాకేత్ కుమార్, అక్షయ్, ఆకాశ్, మనోహర్ రెడ్డి, రామకృష్ణ, అంబేద్కర్, రిత్విక్, దీరజ్, సిద్దేశ్వర్, రామ్ రెడ్డి వంటి వారు అయోధ్యకు వెళ్ళేవారిలో ఉన్నారు.

## ఖేడ్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులతో కలిసి కెసిఆర్ జన్మదిన వేడుకలు కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ బాపూజీ కేసీఆర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రవీందర్ నాయక్ పార్టీ అధ్యక్షుడు పరమేష్ కల్హేర్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు దుర్గారెడ్డి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పరశురాం మున్సిపల్ కౌన్సిలర్లు అభిషేక్ షట్కర్ విట్టల్ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ మారుతి బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో బాలికలు ముందుండాలి

### –డి.అంజయ్య మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో శుక్రవారం రాత్రి జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో వార్షికోత్సవం జరిగింది. బాలికలు బాగా చదివి ఉన్న స్థానంలోకి వచ్చి సమాజ నిర్మాణంలో బాలికలు ముందుండాలని సదాశివపేట మండల విద్యాధికారి డి అంజయ్య తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను 100% వినియోగించుకొని జీవితంలో పైకి రావాలని ఆయన తెలిపారు. 10వ తరగతిలో 100% ఫలితాలు తీసుకురావాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్సిఓ ప్రభాకర్ తెలిపారు. దేశ ప్రగతికి బాలిక విద్య ఎంతో ముఖ్యమని సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీశ్వర్ తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతిలో 100% ఫలితాలు వచ్చాయి ముగ్గురు బాలికలకు 10 జీపీఏ సాధించారని ఈసారి 100% ఫలితాల కోసం కృషి చేస్తున్నామని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రూప తెలిపారు. బాలికలు చక్కని సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ ఉపాధ్యాయులు సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్స్ హిందూ ఆదర్శ రెడ్డి



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : స్వరాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు,సాధించిన రాష్ట్రాన్ని పది ఏండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సంద్భంగా భారతి నగర్ డివిజన్ లో గల ఈ.ఎస్.ఐ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అద్భుత విజయాలను కేసిఆర్ పాలనలో సాధించడం జరిగింది అని అన్నారు..ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజ, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్,మాజీ కార్పొరేటర్ అంజయ్య,సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్,డివిజన్ ప్రెసిడెంట్ బూన్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష యాదవ్, మైనార్టీ ప్రెసిడెంట్ అజీముద్దిన్, మైనారిటీ నాయకులు గౌస్,జవిద్,వైస్ ప్రెసిడెంట్ తార సింగ్,సీనియర్ నాయకులు పాటి సత్యనారయణ,పాపయ్య, యాధి రెడ్డి,యూత్ నాయకులు జాకీర్,సరేష్,రాకేష్,ఆనంద్.ఆసుపత్రి సిబ్బంది బేబీ,సురేష్,రామకృష్ణ ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే బిసిల అభివృద్ధి

- బిసి కులగణన చేయడం హర్షనీయం
- దేశ చరిత్రలో కులగణనలో 3వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం
- కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జు ఖర్గె,
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు
- మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని పూర్తి చేసే దిశలో ప్రభుత్వం అడుగులేస్తుందని మెదక్ మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే 3వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రంలో బిసి కులగణన తీర్మాణాన్ని అసెంబ్లీలో ఆమోదించడం సంతోషకరం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జు ఖర్గె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధి భారత్ జోడో యాత్రలో ప్రకటించిన విధంగా తీర్మాణం చేయడం జరిగిందని పేర్కోన్నారు. బిసిలకు రాజకీయంగా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం బిసి లకు 10 కోట్లు మాత్రమే చెల్లించి చేతులు దుల్పుకున్నారని ఆయన ఎద్దేవ చేశారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వంలో 150 కోట్లు కేటాయించిందని పేర్కోన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు ఎంతో ఆనందంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్, కౌన్సిలర్ లు దాయర లింగం, ఆవారి శేఖర్, బొజ్జ పవన్, మంగ మోహన్ గౌడ్, మ్యాకల రవి, గాడి రమేశ్, సంతోష్, జిలకరి లింగం, కిష్టయ్య, మున్నా, సయ్యద్ మున్న, అశోక్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## నా కూతురు పెళ్లి ఆశీర్వదించండి : రాష్ట మంత్రి దామోదర



అందోల్ మేజర్ న్యూస్ : మా కుటుంబాన్ని ఆదరిస్తున్న అందోలు నియోజకవర్గ ప్రజల దీవేనలు నా కూతురుపై కూడా ఉండాలని మంత్రి దామోదర అన్నారు. ఈ నెల 29న హైదరాబాద్‌లో నా కూతురు త్రిష వివాహం ఉందని, మార్చి 3న సుల్తాన్‌పూర్ వద్ద విందును ఏర్పాటు చేశారు. ఈ వివాహనికి సంబంధించిన పెండ్లి పత్రికలను ఆయా కుల సంఘాల పెద్దలకు మంత్రి అందజేశారు. నా కూతురు త్రిష?అల్లుడు మణికంత నూతన దంపతులను ఆశీర్వదించాలని ఆయన కొరారు.

# శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం కలెక్టరు రాజర్షి షా




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పదవతరగతి లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం గా ఉపాధ్యాయులు , తల్లితండ్రులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.హవేలీ ఘనపూర్ మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు, 100% ఉత్తీర్ణత సాధించేందుకు తల్లిదండ్రులు ఇంటి వద్ద తీసుకోవాల్సిన చర్యలు మరియు విద్యార్థుల ప్రిపరేషన్ గురించి సూచనలు చేయడం జరిగింది. మంచిగా కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలియజేశారు. విద్యార్థులను టీవీ మాధ్యమాలకు ఫోన్లకు దూరంగా ఉంచాలని వారు సరిగ్గా చదువుకున్నారా లేదా అని పరిశీలించాలని నిరంతరం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలను మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ప్రిపరేషన్-ప్రణాళిక గురించి వారితో ముచ్చటించడం జరిగింది.విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గ్రాండ్ టెస్ట్ లను సద్వినియోగ పరుచుకోవాల ని, విద్యార్థులను పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని ,చదువు తప్ప వేరే ఇతర పనులు విద్యార్థులకు చెప్పకుండా ఉండాలని తెలియజేశారు.సిలబస్,విద్యార్థుల హాజరు, ఏ బి సి డి గ్రూపు గా విభజించిన విద్యార్థుల యొక్క స్థాయి నీ తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్ట పడి చదివి , ఉపాధ్యాయులకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అనంతరం హవేలీ ఘనపూర్ మండల కేంద్రం లో ఉన్న ప్రాథమిక పాఠశాలను,అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి,రికార్డ్ లు పరిశీలించారు. విద్యార్థులను ఆహారం ఎలా పెడుతున్నారు? రుచిగా ఉంటుందా?అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం హవేలీ ఘనపూర్ తహశీల్దార్ నారాయణ , కరుణాకర్ నీలకంఠం, సుదర్శనమూర్తి అధికారులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# మిరుదొడ్డి ఎస్ఐగా బోయిని పరశురాములు



మిరుదొడ్డి / సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గతంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ గా బాధ్యతలు నిర్వహించిన బోయిని పరశురాములు మిరుదొడ్డి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన శనివారం రోజున విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ఏదైనా సమస్య వస్తే నేరుగా పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని అన్నారు. సమస్యను చెప్పుకొని సహాయం పొందాలని సూచించారు . సైబర్ నేరగాల్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరో అపరిచితులు ఫోన్ చేసి మీ బ్యాంకు సంబంధించిన వివరాలు అడిగితే ఎవరికీ చెప్పకూడదని అన్నారు. మొబైల్ లో వచ్చిన మెసేజ్ లను నొక్క రాదని, ఓటిపి చెప్పరాదని తెలిపారు. వాహన దారులు వాహనానికి సంబందించిన ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకొని పోలీసులు అడిగినప్పుడు చూపించాలని తెలిపారు.ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, కార్ నడిపే వారు సీట్ బెల్ట్ విధిగా పెట్టుకోవాలని సూచించారు.గుట్కా కు, జూదానికి దూరంగా ఉండాలని, అక్రమ ఇసుక, అక్రమ కలప రవాణా చేయరాదని అన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: ఉపాధి హామీ సిబ్బందితో జడ్పిసిఈవో ఎల్లయ్య ,ఏపీడి రామాంజనేయులు రేగోడు మండల పరిషత్ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష



సమావేశాన్ని నిర్వహించారు. ఈజీఎస్ లో ప్రస్తుతమున్న ఉపాధి కూలీల సంఖ్య 40 కంటే సగటు సంఖ్య50 వరకు పెంచాలని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది జెడ్పిసిఈవోకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జగన్మోహన్ సింగ్ ,ఈసీ జగదీష్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, కేశయ్య, ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం



రాయపోల్, మేజర్ న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాయపోల్ కాంప్లెక్స్ ప ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం రాయపోలు ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రతిరోజు ఉపాధ్యాయులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వలన వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని చెప్పారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈఓ గా అజయ్, ఎంఈఓ గా రజిత, ప్రధానోపాధ్యాయురాలుగా కార్తీక్, ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు.

# రేగోడులో కెసిఆర్ జన్మదిన వేడుకలు



రేగోడు సూర్య -మేజర్ న్యూస్: మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన రేగోడు లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఈలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికుల పనిచేయాలని పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వినోద్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఎంపీటీసీ నర్సింలు, నాయకులు తాజా మాజీ సర్పంచులు బాదన పల్లి నర్సింలు, రవీందర్, గురునాథ్ రెడ్డి, కృష్ణమూర్తి యాదవ్, రాజ్ కమల్ ,సంతోష్ రావు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ ; పేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పనుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్గా నాగలక్ష్మి ,అడిషన ల్ కలెక్టర్ గా సయ్యిదా, ఆర్జెడిగా సరిత, డిఈఓగా మనోజ్ఞ ,డిప్యూటీడీవోగా స్పందన, ఎంఈఓ గా భవాని ,హెచ్ఎంగా భార్గవి వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు డి వెంకటేశం ఇతర ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు.

# గురుకులాలలోనే నాణ్యమైన విద్య

: ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి




కొండపాక మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గురుకుల పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి అన్నారు శనివారం మండల పరిధిలోని దుద్దెడ గురుకుల పాఠశాలలో 10 12 తరగతిలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో నరసింహ చారి మాట్లాడారు గత ఆరు సంవత్సరాల నుండి కలిసి ఉన్న విద్యార్థులతో ఏర్పాటుచేసి ఒకవైపు ఆనందం కలిగిన మరోవైపు బాధను కలిగిస్తుందని ప్రిన్సిపాల్ నరసింహ చారి అన్నారు పిల్లల తల్లిదండ్రుల సహకారంతో ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులకు అన్ని రంగాలలో ముందుకు తీసుకపోయే విధంగా తన వంతు కృషి చేస్తున్నానని ఆయన అన్నారు గురుకుల పాఠశాలలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ముందుకు తీసుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు ఐదవ తరగతి చదివే విద్యార్థులు తల్లిదండ్రులు ఇచ్చి ఒక ఇంటి కుటుంబం లాగా ఉన్న గురుకుల పాఠశాలలో చేర్పించడం మాకు చాలా సంతోషంగా ఉందని వారి పిల్లలు కూడా మా సంత పిల్లలాగా చూసుకుంటూ అన్ని విధాలుగా అర్నిశలు కృషి చేస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు తోటి విద్యార్థులతో తోబుట్టువులుగా కలిసిమెలిసి పెరిగి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం తట్టుకోలేకపోతున్నామని పదవ తరగతిలో ప్రతి విద్యార్థి పదికి పది జిపిఎస్ సాధించి ఇంటర్ లో చేరే విద్యార్థులకు అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు విద్యార్థులు ఆటలు పాటలతో అందరినీ అలరించాలని వినోదం కోసం రాంప్ గేమ్స్ నిర్వహించారు వారి అనుభవాలను తెలియజేశారు విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు.



బెజ్జంకి,సూర్యన్యూస్: బీఆర్ఎస్ పార్టీ అధినేత,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలలను సహకారం చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రజానేతగా నిలిచారని బీఆర్ఎస్ శ్రేణులు కొనియాడారు.ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,అనుబంధ కమిటీల నాయకులు,మాజీ సర్పంచులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను పెద్ద శంకరంపేటలోని మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఎంపీపీ పలువురు ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేయగా కార్యకర్తలందరికీ తినిపించుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు సర్పంచులు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు బోన్ల దత్తు.. జంగం రాఘవులు సురేష్ గౌడ్ సూర్య ప్రకాష్.. కోణం అంజయ్య అశోక్ శ్రీనివాస్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం కలెక్టరు రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పదవతరగతి లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం గా ఉపాధ్యాయులు , తల్లితండ్రులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.హవేలీ ఘనపూర్ మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు, 100% ఉత్తీర్ణత సాధించేందుకు తల్లిదండ్రులు ఇంటి వద్ద తీసుకోవాల్సిన చర్యలు మరియు విద్యార్థుల ప్రిపరేషన్ గురించి సూచనలు చేయడం జరిగింది. మంచిగా కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలియజేశారు. విద్యార్థులను టీవీ మాధ్యమాలకు ఫోన్లకు దూరంగా ఉంచాలని వారు సరిగ్గా చదువుకున్నారా లేదా అని పరిశీలించాలని నిరంతరం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండాలని తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలను మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ప్రిపరేషన్-ప్రణాళిక గురించి వారితో ముచ్చటించడం జరిగింది.విద్యార్థులు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గ్రాండ్ టెస్ట్ లను సద్వినియోగ పరుచుకోవాల ని, విద్యార్థులను పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని ,చదువు తప్ప వేరే ఇతర పనులు విద్యార్థులకు చెప్పకుండా ఉండాలని తెలియజేశారు.సిలబస్,విద్యార్థుల హాజరు, ఏ బి సి డి గ్రూపు గా విభజించిన విద్యార్థుల యొక్క స్థాయి నీ తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా కష్ట పడి చదివి , ఉపాధ్యాయులకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అనంతరం హవేలీ ఘనపూర్ మండల కేంద్రం లో ఉన్న ప్రాథమిక పాఠశాలను,అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి,రికార్డ్ లు పరిశీలించారు. విద్యార్థులను ఆహారం ఎలా పెడుతున్నారు? రుచిగా ఉంటుందా?అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం హవేలీ ఘనపూర్ తహశీల్దార్ నారాయణ , కరుణాకర్ నీలకంఠం, సుదర్శనమూర్తి అధికారులు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

# నాగన్ పల్లి పాఠశాలలో పాఠశాల పండుగ వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని నాగన్ పల్లి గ్రామంలోని పాఠశాల పండుగ కార్యక్రమం ఎంపీపీ ఎస్ నాగన్పల్లి లో శనివారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం ప్రతి సంవత్సరం పాఠశాలలో నిర్వహిస్తారు ,ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులకు పిల్లలకు పాఠశాల పట్ల ఒక బాధ్యత కలిగేటట్టుగా వాళ్ళు పాఠశాలలో ఒక భాగం అనే భావన కలిగించడానికి, ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా డాక్టర్ విజయలక్ష్మి ప్రగతి నర్సింగ్ హోమ్ జహీరాబాద్ రావడం జరిగింది మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రజిని రావడం జరిగింది డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ,ఏ సందర్భంలోనైనా సరే చదువుని కొనసాగించేటట్టుగా మన ఇంట్లో ఆ వాతావరణం కలిగించుకోవాలి ఒక నమ్మకంతో జీవితం గడపాలి అంటే కచ్చితంగా మనకు చదువు అనేది తోడ్పడుతుంది అనే విషయం చెప్పడం జరిగింది రాయికోడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రజిని మాట్లాడుతూ పిల్లల అలవాట్ల పట్ల జాగ్రత్త వహించాల్సిందిగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి పిల్లల మానసిక స్థితిని ఎలా అర్థం చేసుకోవాలి వాళ్ళ వయసుకు తగ్గట్టు వాళ్ళ ప్రవర్తన ఆలోచన తీరుకు ఉండేటట్టుగా మనం పెంచాలి అనే విషయాన్ని చెప్పడం జరిగింది. అబ్బాయిలని అమ్మాయిలని వేరు వేరు అనే భావనతో కాకుండా సమానమనే భావనతో పెంచాలి అని చెప్పడం జరిగింది ఈయొక్క ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీఓ ఎండీ మసూద్ షరీఫ్‌కు ఫీల్డ్ అసిస్టెంట్స్‌లు సన్మానం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఇటీవలే రాయికోడ్ మండలం ఎంపీడీఓ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎండీ మసూద్ మోహినొద్దీన్ షరీఫ్ కు మండల ఫీల్డ్ అసిస్టెంట్ లు శనివారం నాడు శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు ఎంపీడీఓ షరీఫ్ మాట్లాడుతూ అందరిని కలుపుని వెళ్తూ మండల అభివృద్ధి కొరకు పాటుపడతానని అలాగే స్పెషల్ ఆఫీసర్లు,ఆయా శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది,కంప్యూటర్ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేస్తూ పనులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తిచేస్తూ, మండలానికి మంచి పేరు తీసుకురావాలని,ఉపాధి హామీ లో కూలీల సంఖ్య పెంచి పనులను పూర్తి చేయాలని ,గ్రామాల సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు సమావేశాలు నిర్వహించాలని మండల ఫీల్డ్ అసిస్టెంట్స్ లకు సూచించారు అంతేకాకుండా సమన్వయతో పనిచేయాలని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో టి ఏ లు మరియు మండల వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# చేగుంట, నార్సింగి మండలాలకు...

# నాలుగు కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు

**దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



చేగుంట :మేజర్ న్యూస్:- చేగుంట, నార్సింగి మండలాల లోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు 4 కోట్ల నిధులను జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ మంజూరు ఇచ్చినట్లు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధుల క్రింద మంజూరైన రెండు కోట్ల పదిలక్షల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. చేగుంట మండలం లోని వివిధ గ్రామాలలో 2022- 2023 సంవత్సరానికి 12 గ్రామాలలో, 33 పనులు చేపట్టేందుకు ఈ నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. శనివారం ఆయన మండలంలోని



గ్రామాలలో పర్యటిస్తూ మంజూరు పత్రాలను అందజేసి, వెంటనే పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని, ఆయన చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తో కలిసి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ పనులను మార్చి లోగా పూర్తి చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మండలంలోని మిగతా గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దుబ్బాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు అప్పటినుండి అసంపూర్తిగానే మిగిలిపోయాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల పాలనలో బి. ఆర్. ఎస్ పార్టీ ప్రభుత్వం ఎలాంటి పనులను చేయలేదని ఆయన దుయ్యబట్టారు. చేగుంట మండలంలో అసంపూర్తిగా ఉన్న పనులన్నింటికీ నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా క్రీడా ప్రాంగణానికి సైతం ప్రత్యేక నిధుల మంజూరి కోసం కృషి చేస్తున్నానన్నారు. ఈ క్రమంలోనే రాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేగుంట ,నార్సింగి మండలాల లోని వివిధ గ్రామాలలో సి.సి రోడ్ల నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల్ని మంత్రి కొండ సురేఖ మంజూరు చేసిందని అన్నారు. చేగుంట మండలంలోని 13 గ్రామాలలో ,16 పనుల గాను ఒక కోటి 25 లక్షలు మంజూరి కాగా, నార్సింగి మండలంలోని నాలుగు గ్రామాలలో ఏడు పనులు చేపట్టుటకు గాను 75 లక్షల నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. 2023-- 24 సంవత్సరానికి గాను ఈ నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. సి.సి రోడ్ల పనులను వెనువెంటనే పూర్తి చేయించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాలలోని ప్రజలు సైతం అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, రాంపూర్ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు శ్రీకాంత్ ,సతీష్, జూకంటి రాజా గౌడ్, అన్నారు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిగోజి నర్సింలు, నాయకులు గోపాల్ రెడ్డి, స్వామి, రవీందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటకు డిగ్రీ కళాశాల

# తేలేకపోతే ఎన్నికల్లో పోటీ చేయ

**: చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



చేగుంట మేజర్ న్యూస్ :-చేగుంటకు డిగ్రీ కళాశాల ను తప్పక మంజూరు చేయిస్తానని, ఉన్నత విద్యకు బాట వేస్తానని, అలా చేయలేకపోతే ఎన్నికలలో పోటీ చేయబోనని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన చేగుంట మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనుల మంజూరి పత్రాలను సంబంధికుల కు అందజేశారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి న భూతో నా భవిష్యత్తు అన్న విధంగా చేగుంట ను ,మండలాన్ని అభివృద్ధి చేశాడని గుర్తు చేశారు. తన తండ్రి అయిన ముత్యం రెడ్డి శంకుస్థాపన చేసి, అసంపూర్తిగా ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయిస్తానన్నారు. చేగుంట ను అన్ని రంగాలలో తీర్చిదిద్దాలన్న తన తండ్రి ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. గెలిచిన తర్వాత ముత్యం రెడ్డి కళాశాల మంజూరి పత్రంతో చేగుంటలో అడుగుపెట్టి ఉన్నత విద్యకు బాట వేశారన్నారు. పాలిటెక్నిక్, ఆదర్శ పాఠశాల, గిరిజన బాలికల గురుకుల క్రీడ పాఠశాల, కళాశాలల తో పాటు అనేక విధాలుగా చేగుంటను అభివృద్ధి పథంలో నడిపించారన్నారు .ఆయన ఆకాంక్ష మేరకు చేగుంట కు డిగ్రీ కళాశాలను కచ్చితంగా మంజూరీ చేయిస్తానన్నారు. కాంగ్రెస్ పాలనలో కళాశాల మంజూరి చేయించకపోతే ఇకముందు ఎన్నికలలో పోటీ చేయనని తెలిపారు. చేగుంటలో చాలా పనులు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలందరూ తనను ఓడించినా.... ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, రాంపూర్ మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, సతీష్, రాజా గౌడ్, స్టాలిన్ నర్సింలు, కనకయ్య, సాయి కుమార్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా...

## కొనసాగుతున్న ఉచిత ఐటీసేవలు



సంగారెడ్డి మెజార్ న్యూస్ ; మెదక్ జిల్లా పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయుల సంబంధించి 2023 -24 సంవత్సరంకు గాను గత వారం ప్రారంభమైన ఉచిత ఐటీ సేవలు మెదక్ జిల్లా కేంద్రంలోని పిఆర్టియు కార్యాలయంలో విజయవంతంగా కొనసాగుతుంది .ఉద్యోగ ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ తెలిపారు మరియు ఈ ఉచిత ఐటీ సేవలు ఈనెల 25 తేదీ వరకు కొనసాగుతాయని అయన తెలిపారు ఇప్పటివరకు 250 మంది ఉపాధ్యాయులకు సంబంధించి ఉచితంగా ఐటి చేశామని మరియు ఇంకా ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ సేవ నిర్వాహకులు రాఘవేందర్, నందరాం రఘుబాబు, రామకృష్ణ, సుభాష్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్, షిరిగే చంద్రశేఖర్ ఎల్ మల్లారెడ్డి , ఇమ్మడి సంతోష్ కుమార్. మహేష్ , లు పాల్గొన్నారు

# ఘనంగా బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయిపద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, నాయకులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు, అనంతరం మెదక్ జిల్లా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది అన్నారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు.అభివృద్ధి,సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన మాజీ సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల దీవెనలతో కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కక్ష సాధింపు చర్యలతో బిఆర్ఎస్ కార్యకర్తలను ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఆరుగారెంటీలలో మరియు 420 హామీలలో ఏ ఒక్కటి కూడా సరిగా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పడేలా చేస్తూ తెలంగాణకు వెనుకకు నెట్టుతోందని అన్నారు. ఈ కాంగ్రెస్ పాలన అంతమించే వరకు మనం ఉద్యమం చేపట్టి కెసిఆర్ నేపథ్యంలో ప్రజల ఆశీర్వాదం ద్వారా ముందుకు సాగుతాం అన్నారు. రాబోయే కాలంలో తప్పకుండా బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది బిఆర్ఎస్ పాలనలో ప్రజలే అధిష్టానం అని అన్నారు. ప్రజలకు అండగా ఉండేది బిఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ కార్యకర్తలకు ప్రజలకు కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని అన్నారు. ఆ భగవంతుడు కెసిఆర్ కి మరింత ధైర్యాన్ని మనోబలాన్ని ఇస్తూ ప్రజల అండ దండలతో ముందుకు నడిపించే విధంగా నిండు నూరేళ్లు ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించాను అని అన్నారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యం. గంగాధర్,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్ మెదక్, హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్,లక్ష్మీనారాయణ గౌడ్ మామిళ్ళ ఆంజనేయులు,ఎంపీపీ శేరీ నారాయణరెడ్డి కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, బిర్ఎస్ నాయకులు రాగి. అశోక్, లింగారెడ్డి,కృష్ణ గౌడ్ కిష్టయ్య,చంద్రకళ,సలాం, జుబేర్ అహ్మద్, శేఖర్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటాయపల్లిలో 3 ఇండ్లల్లో చోరీ

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు తాళం వేసి ఉన్న మూడు ఇండ్లల్లో చొరబడి నగలు, నగదును ఎత్తుకెళ్లారు. చిన్న లంబ కొమురయ్య ఇంట్లో చొరబడి బంగారు నగలు వెండి నగలు లక్ష రూపాయల నగదును దోచుకున్నారు చీమల సత్యనారాయణ గౌడ్ ఇంట్లో చొరబడి పదివేల నగదును ఎత్తుకెళ్లారు కిస్టపురం శ్రీనివాస్ ఇంటి తాళం పగలగొట్టి లోపలకు చొరబడి చోరీకి విఫల యత్నం చేశారు. శనివారం తూప్రాన్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ జరిపారు అలాగే క్లూస్ టీం కూడా వెళ్లి చోరీ జరిగిన మూడు ఇళ్లల్లో నుంచి దొంగల ఆధారాలను సేకరించారు.

# పట్టా భూమిలో మట్టి రవాణాకు అనుమతి తప్పనిసరి

## –జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో మట్టి అక్రమ రవాణాన్ని అరికట్టడానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టమైన ఆదేశాలు జారీ. జిల్లాలో మట్టి అవసరం గల వ్యక్తులు మట్టికి అనుమతి కావాలని జిల్లా మైనింగ్ కార్యాలయంలో సంప్రదించడం జరిగినది. దీనిపై జిల్లా మైనింగ్ అధికారి బి జయరాజు స్పందిస్తూ జీవో నెంబర్ 48 ఇండస్ట్రీస్ మరియు కామర్స్ శాఖ తేదీ 26, 7 ,2017 ద్వారా ప్రభుత్వం అత్యవసర నిమిత్తం మట్టి, కంకర మొదలగు వాటికి ఉపసంచాలకులు ఘనులు మరియు భూగర్భ శాఖ వారికి రీజన్ల వారీగా అనుమతి ఇవ్వవచ్చని తెలిపినది అన్నారు. దీనికై పట్టా భూమిలో మట్టి ఎత్తు వంపులు సరి చేసుకోవాలన్న ఇతర ప్రాంతానికి తరలించాలన్న ఆన్లైన్ ప్రభుత్వ Www. Mines.Telangana .gov.in ద్వారా మట్టి అనుమతి కావలసిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దీనికై పట్టా పాస్బుక్ ప్రదేశం యొక్క పటము ఆధార్ కార్డు, పాన్ కార్డు ,సదరు వ్యక్తి యొక్క ఫోటో ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేసి తగిన రుసుము చెల్లించవలసి ఉంటుంది. తదనంతరం ఉపసంచాలకులు సదరు రీజియన్ వారు ఆ దరఖాస్తులను జిల్లాల వారీగా పంపడం జరుగుతుంది.ఆపై సదరు జిల్లా అధికారి, సదరు మండల రెవెన్యూ అధికారిని ఎన్ఓసి కై అడగటం జరుగుతుంది వారిచ్చిన ఎన్ఓసి తదనంతరం సదరు జిల్లా అధికారి దరఖాస్తు ప్రదేశాన్ని తనిఖీ చేసి నివేదిక ఇవ్వడం జరుగుతుంది. ఈ పని అంతా ఆన్లైన్ లోనే జరపవలసి ఉంటుంది. సదర్ జిల్లా మైనింగ్ అధికారి సిఫారసు మేరకు ఉపసంచాలకులు తాత్కాలిక అనుమతి సదరు దరఖాస్తుదారునికి అనుమతించడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని మట్టి అవసరం ఉన్న వ్యక్తులు పట్టాదారులు వినియోగించుకోవలసినదిగా కోరనైనది. జిల్లాలో మట్టి అక్రమ తవ్వకం మరియు రవాణా ఎవరు చేసినా ఊరుకునేది లేదని అందరూ అనుమతి తీసుకోవాలని తెలియజేయనైనది.

# జిల్లా కార్యదర్శిగా శశిధర్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక ఉమ్మడి మండల బిజెపి అధ్యక్షులు మన్యం శశిధర్ రెడ్డి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు పార్టీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి జిల్లా కమిటీ ఏర్పాటు చేయడంతో శశిధర్ రెడ్డికి కార్యదర్శిగా అవకాశం కల్పించారు ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కార్యదర్శులు నియమించినందుకు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు జిల్లా కార్యదర్శి బాధ్యత రావడంతో తమకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు పార్టీ ఎదుగుదల కోసం జిల్లాలో తన వంతుగా అహమేశ్వర్ కష్టపడి పని చేస్తారని తెలిపారు 9 సంవత్సరాల పాటు మండల అధ్యక్షునిగా పనిచేసే పార్టీకి అన్ని విధాల సాయ సహకారాలు నిర్ణయించినవని గజ్వేల్ నియోజకవర్గ పెద్దలకు మండల బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత

## – రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి



సిద్దిపేట రూరల్.మేజర్ న్యూస్: ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుకను తరలిస్తున్న వ్యక్తులను పట్టుకుని వాహనాన్ని సీజ్ చేసినట్లు రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెర్లమద్ది నుండి సిద్దిపేటకు అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ లో కుంచం రమేష్ అనే వ్యక్తి తరలిస్తుండగా తన సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకోవడం జరిగిందన్నారు. విచారణ జరిపి తగు చర్య తీసుకుంటామని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన, కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక కుకునూరు పెల్లి మండల పార్టీలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేసి ఘనంగా నిర్వహించారు కొండపాక మండల పరిధిలోని దుద్దెడ శంభు దేవాలయం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు కుకునూరు పెల్లి మండల కేంద్రంలో పొల్కంపల్లి నరేందర్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన ఘనంగా నిర్వహించారు ముందుగా దేవాలయంలో పూజలు నిర్వహించి కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని వారు భగవంతుని కోరుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రాణానికి సైతం తెగించి రాష్ట్రాన్ని సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వారు పేర్కొన్నారు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపించాడని కెసిఆర్ చేసిన సేవలు రాష్ట ప్రజలు ఏనాడు మరువలేని వారన్నారు రాష్ట్రానికి కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే శ్రీరామరక్ష అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ దుర్గయ్య మాజీ ఎంపీపీ బుద్ధుల కనకయ్య దోమల ఎల్లం సురేందర్రావు రామ్మోహన్ గంగాధర్ రాజు మహిపాల్ రెడ్డి రాజిరెడ్డి మహాదేవ్ శ్రీనివాస్ గౌడ్ పిల్లి నాగరాజు నవీన్ పరశురాముడు నరసింహులు అఖిల్ పాండు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అంకిడిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వంగ గాలి రెడ్డి ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి మన్ననలను పొందారు జిల్లా విద్యాధికార్య మణిదీప్ ప్రధానోపాధ్యాయురాలుగా మమత ఉపాధ్యాయులుగా శ్రావణి మల్లేశ్వరి అంజలి పుష్ప అటెండర్ గా స్వామి రాములు విధులు నిర్వహించి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు స్వయం పరిపాల దినోత్సవం లో విద్యార్థులు వారి ధైర్యంతో ముందుకు వచ్చి వారితోటి విద్యార్థులకు విద్యను బోధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు పాఠశాలకు డిప్యూటేషన్ పై వచ్చిన భవాని బదిలీపై తోరణాల పాఠశాలకు వెళ్లడంతో ఆమె పదో తరగతి విద్యార్థులకు కంపాక్స్ బాక్సులు ప్యాడ్స్ పెన్నులు బహుమతిగా అందించారు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమెకు ప్రత్యేకత తెలియజేశారు అది కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుకారాం విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జహీరాబాద్ రూరల్ సిఐగా నవీన్ కుమార్



న్యాల్ కల్, మేజర్ న్యూస్ : జహీరాబాద్ రూరల్ సీఐ (వలయాధి కారి)గా కే. నవీన్ కుమార్ శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈయన ఇప్పటివరకు సదాశివపేట సీఐగా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. అలాగే ఇప్పటివరకు జహీరాబాద్ రూరల్ సీఐగా పనిచేసిన నోముల వెంకటేశం హైదరాబాద్ కి బదిలీపై వెళ్లారు. అనంతరం జహీరాబాద్ రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ కుమార్ కు పోలీస్ శాఖ సిబ్బంది తోపాటు పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# డీఎస్పీని సన్మానించిన అబ్బు అలీ ఖాన్





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : పటాన్ చెరులో నూతనంగా వచ్చిన డీఎస్పీ రవీందర్‌రెడ్డి, పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌రెడ్డిని ఘనంగా సన్మానించడంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామచంద్రాపురం టీపీఎస్ మండల అధ్యక్షుడు అబ్బు అలీ ఖురేషీ, జంగయ్య, ఖుద్బుద్దీన్, అక్తర్ పాషా, తోఫిక్, యాదుల్ తదితరులు పాల్గొన్నారు.